సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 10, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# సాగునీటి కష్టాలు తీర్చండి



## ఎమ్మెల్యేకు రైతుల వినతి

రాజపేట, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం 15వ ప్యాకేజీ జగదేవ్ పూర్ ఓటి కాలువ ద్వారా రాజపేట మండలం మల్లగూడెం చెరువులోకి నీటిని విడుదల చేసి అక్కడి నుండి గొలుసుకట్టు కాలువల ద్వారా మండలంలోని అన్ని చెరువులకు నీటిని విడుదల చేసి ఇక్కడ రైతులను ఆదుకోవాలని, సుమారు 25 రోజుల నుంచి రైతులు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఆదివారం రాజపేట మండల కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యేకు రైతులు, జేఏసీ నాయకులు గాంధీ చౌరస్తా వద్ద వినతి పత్రం అందించి తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వేడుకున్నారు.కార్యక్రమంలో రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బెడిదే వీరేశం, సందిలా భాస్కర్, ఉప్పలయ్య, జెన్నే సిద్ధులు, వెంకటేష్, రేగు ఎల్లయ్య, శ్రీశైలం, లక్ష్మణ్, బండి సిద్ధులు, నరసింహులు, కిష్టయ్య, దయ్యాల రవి, సీతయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని సన్మానించిన బిజెపి నాయకులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ, మండల శాఖ ఆధ్వర్యంలో వరంగల్- -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండకు వెళ్ళుచున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డికి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్వాగతం పలికారు. పార్టీకి ఆకర్షితులై మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కై రోడ్డు మరమ్మతులు




## ఎస్పి శరత్ చంద్ర పవార్

*నల్గొండ జిల్లా బ్యూరో*

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలకై ఆర్ఆర్ఆర్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు మరమ్మతులు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్ఆర్ఆర్ కార్యక్రమం ప్రారంభించి జాతీయ, రాష్ట్రీయ రహదారుల ఆర్ అండ్ బి పంచాయతి రాజ్ రోడ్డు గ్రామాల మధ్య నుంచి వెళ్లే 109 గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల ప్రజలు, వాహనదారులు రోడ్డు దాటుతున్న క్రమంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు ఆర్ఆర్ఆర్ నూతన కార్యక్రమం ద్వారా సంబంధిత పోలీస్ అధికారులు, రోడ్డు సేఫ్టీ వింగ్, పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 41 బ్లాక్ స్పాట్ గుర్తించి ప్రమాదాల నివారణా చర్యలలో భాగంగా గతంలో నల్లగొండ నుంచి చౌటుప్పల్ వెళ్లే ఎండిఆర్ రోడ్డు కాంచనపల్లి గ్రామ శివారులో ఉన్న ఏఎంఆర్ ప్రాజక్ట్ కాలువ బ్రిడ్జి పై ఇరువైపులా సేఫ్టీ గోడ లేనందున తరుచూ అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాన్ని జిల్లా ఎస్పి గుర్తించి సంబం ధిత అధికారులుతో ప్రమాదాల నివారణకు ఇరువైపుల గోడ నిర్మించటం జరిగింది. అలాగే మునుగోడు నుంచి నార్కట్పల్లి ఆర్&బి రోడ్డులో గల సింగారం గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద బావిలో వాహనాలు పడి ప్రమాదాలు జరుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో బావిని పూడిపించి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే మాల్ నుంచి మల్లేపల్లి రాష్ట్రీయ రహదారి పై తొమ్మిది మూలమలుపుల వద్ద కంపచెట్ల ఉండడం వాహనదారులకు వల్ల కనిపించకపోవడం కారణంగా తరుచూ ప్రమా దాలు జరుగుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారు లతో తొలగించడం జరిగింది. అలాగే మల్లపల్లి నుంచి కొండబీమన పల్లి ఉన్న జాతీయ రహదారి పై మూల మలుపుల వద్ద ఉన్న కంపచెట్లు తొలగించి మరియు వేగా నియంత్రణ చర్యలు,చూచిక పలకలు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఇంకా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఈ సందర్భంగా తెలిపారు.

# కంటి సమస్యతో బాధపడేవారికి మెరుగైన వైద్యం అందిస్తా

### - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### - నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటున్న రాజన్న

### - తమ తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : కంటి సమస్యతో బాధపడేవారికి మెరుగైన వైద్యం అందిస్తానని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజక వర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. జనవరి 19న తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగిం చిన 216 మందికి ఉచితంగా హైదరాబాద్‌లో ఇటీవల కంటి ఆపరేషన్లు చేయించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో మరల వైద్య శిబిరం నిర్వహించినారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి చూపు ఎలా ఉంది అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల చూపు చల్లగా ఉండాలని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూనన్నారు. కంటి సమస్యలు వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తానన్నాని తెలిపారు. గతంలో వైద్య శిబిరానికి రాని వారు కొత్తగా 310 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. 58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం హైదరాబాద్ పంపించగా మిగతా వారిని మంగళవారం రోజు పంపించి ఆపరేషన్ పూర్తి చేయిస్తా అన్నారు. తమ కడుపున పుట్టిన సొంత బిడ్డలే సరిగా పట్టించుకోని ఈ రోజుల్లో సొంత కొడుకు లాగా మా అందరికీ కంటి ఆపరేషన్లు చేయించడమే కాకుండా మళ్లీ మళ్లీ డాక్టర్లతో పరీక్షలు చేయిస్తున్న మనసున్న మంచి మారాజు మా రాజగోపాల్ రెడ్డిని మునుగోడు నియోజక వర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

### కాపుగల్లు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు

# పాండురంగారావు మిత్రమండలి చేస్తున్న కృషి అభినందనీయం

### ముత్తవరపు లక్ష్మమ్మ సుబ్బారావుల జ్ఞాపకార్థం వైద్య శిబిరం

### ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ముత్తవరపు లక్ష్మమ్మ, సుబ్బారావుల జ్ఞాపకార్థం ముత్తవరపు పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో కాపుగల్లు గ్రామ ప్రజలందరికీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావులు అన్నారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తారం పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో పాండురంగారావు తల్లిదండ్రులైన ముతారపు లక్ష్మమ్మ సుబ్బారావుల జ్ఞాపకార్థం హైదరాబాద్‌కు చెందిన శ్యామ్ హాస్పిటల్ వైద్య బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యుల సహకారంతో ఏర్పాటుచేసిన మిగతా 2లో

సూర్య



## నివాళులర్పించిన టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధలోని నరసింహపురంలో ఇటీవల మరణించిన స్వర్గీయ పాల్వాయి విశ్వనాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మోతే టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇట్టి కార్యక్రమంలో కొండ లక్ష్మయ్య, రామారావు, సత్యం, ముంత నరేష్, అనంత చారి,వెంకటేష్ కర్ణ గురవయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు





మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధలోని సర్వారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల గురు కృష్ణ తండ్రి మేకల కృష్ణయ్య పార్ధివదేహానికి పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగారావు మిత్రమండలి చేస్తున్న కృషి అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రమండలి ఆధ్వర్యంలో పాండురంగారావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, రాజకీయాల కంటే ప్రజాసేవ కు పాండురంగారావు ప్రాధాన్యత ఇస్తారని, గ్రామీణ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా పాండురంగారావు చూపుతున్న ఔదార్యం మరువ లేనిదని అన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ముత్తవరపు పాండురంగారావు, లక్ష్మీ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, గుండె, కంటి, ఆర్థోపెడిక్ ,ఈఎన్టి, ఇసిజీతో సహా పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన కాపుగల్లు ప్రజలు వైద్య శిబిరంలో భారీ సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ తన మిత్రమండలి సహకారంతో తన కు జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత గ్రామంలో సేవలు చేయడం తనకు ఇష్టమైన పని అని అన్నారు. కాపుగల్లు గ్రామ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తాను ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావు, ఇఎన్టి ప్రసాద్, డాక్టర్ శ్యామ్, నవీన్, శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మేకల వెంకట్రావు,బొల్లు రాంబాబు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్తవరపు రామారావు, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, బాలబోయిన వీరయ్య, వల్లూరి రవి, లక్ష్మయ్య, మిగడ లింగయ్య, వెంకటేశ్వర్లు, అనబత్తుల సుబ్బారావు, నంబూరు ప్రవీణ్, అప్పారావు, బాడిషా నరసింహారావు, కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన కడారి కల్పన ఐలయ్య యాదవ్‌లను నూతనంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల కమిటి ఆధ్వర్యంలో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, చిలకల శ్రీనివాస యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, గజ్జి పాండు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నరసింహ యాదవ్, నల్ల గణేష్ యాదవ్,మార్గం వెంకటేశం యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, ఆవుల యేసు యాదవ్, ఆవుల ఇస్తారి యాదవ్, మార్గం స్వామి యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, ఎర్రగోని లింగస్వామి యాదవ్, మెండ బుచ్చయ్య యాదవ్, మెండే మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పున్నంరాజు ఆశయాలు సాధిస్తాం



హుజూర్‌గనగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః కోలహలం పున్నంరాజు ఆశయాలు సాధిస్తామని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో సిపిఎం నాయకులు కోలహాలం పున్నంరాజు 37వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మఠంపల్లి మండలం యాతవాకిళ్ల గ్రామంలో పుట్టినటువంటి కోలహలం పున్నంరాజు వ్యవసాయ కూలీలు,కార్మికులకు,కర్షకులకు, రైతులకు అన్ని రకాలుగా కూలీరేట్ల పెంపు కొరకు ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలను కలుపుకుని ఉద్యమాలు నిర్మించినటువంటి వ్యక్తి పున్నంరాజు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని, వారిచ్చిన స్ఫూర్తి, సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో తంగెళ్ల వెంకటచంద్ర, నర్సింహాచారి, లక్ష్మీనరసింహా, తంగెళ్ల గోపరాజు,వెంగళ్‌రెడ్డి నారాయణరెడ్డి, పారుపల్లి శ్రీనివాస్,కట్ట చిన్నగోపాలరావు,నూకల అంజయ్య, కోటమ్మ పాల్గొన్నారు.

## పలివెల కట్ట మైసమ్మ నూతన కార్యవర్గం ఎన్నిక

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివెల గ్రామం కట్ట మైసమ్మ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా గజ్జల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఆనగంటి నరసింహ, కార్యదర్శిగా మార్త నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆనగంటి కృష్ణ, కోశాధికారిగా చెరుకు సైదులు, సహా కోశాధికారగా గోసుకొండ మల్లేష్ కమిటీ సభ్యులుగా పూల శ్రీనివాస్, నాతి నరసింహ, గోస్కొండ వెంకులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జల మల్లయ్య మాట్లాడుతూ కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధి కొరకు నాశాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్రమంత్రిని సన్మానించిన బిజెపి నాయకులు

(మొదటిపేజీ తరువాయి)

అంకిరెడ్డిగూడెంకు చెందిన పర్న సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా బి ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలె చిరంజీవి, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, చినుకని మల్లేష్ యాదవ్, రాధారపు సత్తయ్య, దిండు భాస్కర్, పప్పు వంశీ, రంగయ్య, దామోదర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ,పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన ఐఎన్‌టియూసి నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థాయి శిఖరాలకు చేరుకోవాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో అమర్‌నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు అమర్‌నాథ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో వేడుకలు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లయ్య, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి,కోలపూడి యోహాన్,జక్కుల శంభయ్య, గుండా రామ్‌రెడ్డి, యడవెల్లి వీరబాబు, కోడి ఉపేందర్,షేక్ ముస్తఫా,కందుల వెంకటేశ్వర్లు, పల్లె క్రాంతి, షేక్ అనీఫ్,కందుకూరి రాము,అజ్మ తుల్లా,దుగ్గి వర్మ,కోలపూడి విక్రమ్, శివ, పురుషోత్తం రెడ్డి,వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా ఆలేరు నియోజక వర్గంలోని శారాసిపేట గ్రామానికి చెందిన గిరిలత ఆంజనేయులు 52వేలు, పడమటిసోమారం గ్రామానికి చెందిన సంగం గీతాఉమేష్ 1లక్ష రూపాయల విరాళం ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ సందిగారి బస్వయ్యకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఆలేటి బలరాం,ఆల్వా గోపాల్ రెడ్డి,నడికుడి వెంకటేష్,వంటల శ్రీశైలం,కొమ్మగొని భాస్కర్,ఆలయ మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్‌రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అల్వా రామకృష్ణ రెడ్డి నాయకులు తంతరపల్లి ప్రదీప్ గౌడ్,కుంభం సుభాష్ గౌడ్,బలవంత్ రెడ్డి, ఆంజయ్య, సందిగారి చందు,గండురాజు,విజయ్ గౌడ్,పూజారులు రాంసింగ్, పుణ్యసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మతసామ్రాస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు

## (పీకే మల్లేపల్లి) 56వ ఉరుసు, 40వ 22వ తేదీ ఓం శ్రీ మక్కా మహేశ్వర స్వామి కొండపైన కళ్యాణం








చింతపల్లి, మేజర్‌న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు అని దర్గా నిర్వాహకులు, దర్గా ముత్తావలి. మహమ్మద్ చాంద్ పాషా అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి ఉరుసు 56వ దని, అదేవిధంగా వేలాదిమందికి 40 వ అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 21వ తేదీ శుక్రవారం నాడు జనాబ్ ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా ఇంటి నుండి గంధం ఊరేగించుకుంటూ వచ్చి ఉదయం ఐదు గంటలకు దర్గా వరకు వస్తుందని వారు తెలిపారు. 21వ తేదీ శుక్రవారం ,22 శనివారం, 23వ తేదీ ఆదివారం 3 రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఇటు ఉత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా కొండపైన ఓం శ్రీ గిరి మక్క మహేశ్వర స్వామి ఉత్సవాలు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు కూడా తెలిపారు. 22వ వార్షికోత్సవం సందర్భంగా 22వ తేదీ శనివారం ఓం శ్రీ మక్క మహేశ్వర స్వాములవారికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దర్గా కమిటీ సభ్యులు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టోల్‌గేట్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వాహ నదారుల పట్ల అడ్డగోలుగా దోపిడికి పాల్పడుతున్న చిల్లేపల్లి టోల్‌గేట్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం వాహణదారుల పట్ల టోల్‌గేట్ యజమాన్యం దోపిడి విధానాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని చిల్లేపల్లి మూసివంతెనపై రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 కి.మీ పరిధిలోని గ్రామాలను లోకల్ గ్రామాలుగా పరిగణలోకి తీసుకుని వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని కానీ ఇప్పుడు టోల్‌గేట్ వారు లోకల్ వారికి కూడా 110 రూపాయలు టోల్‌ఫీజ్ వసూలు చేస్తున్నారన్నారు. కలెక్టర్‌తో పాటు స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని అన్ని పార్టీల నాయకులు, పాత్రికేయులను పిలిపించి వారి సమక్షంలో చర్చలు జరిపి లోకల్ వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి వాహనదారులకు ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐటియూసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, షేక్ మదార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్, తిప్పన రాంరెడ్డి, వంగాల రంజిత్‌రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, వంగాల లక్ష్మి నరసింహారెడ్డి, బొమ్మకంటి సైదులు,నక్క వెంకట్‌గౌడ్, వినయ్,పావని పాల్గొన్నారు.




# ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల నూతన కూలీరేట్లు పెంచాలి

## – ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర ,ధరలకు అనుగుణంగా రైస్‌మిల్లు హమాలీ కార్మికులకు నూతన కూలీరేట్లు పెంచాలని లోకల్ రైస్ మిల్లర్స్ యజమాన్యాలను, రైస్ వర్కింగ్‌దారులను ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు. పట్టణ లోకల్ రైస్‌మిల్లుల హమాలీల కూలీరేట్లు గతంలో చేసుకున్న ఒప్పంద కాలపరిమితి జనవరి నెలతో ముగియడంతో నూతన ఒప్పందం చేసుకొనుటలో భాగంగా ఆదివారం స్థానిక ముత్తినేని కోటయ్య మిల్లులో లోకల్ రైస్‌మిల్లుల యజమాన్యాలతో, రైస్ వర్కింగ్ దారులతో, మేస్త్రీలతో, యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. చర్చల్లో ఇరువర్గాల వారు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో వాయిదా వేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వరరావు,పొనుగుపాటి వెంకటేశ్వరరావు,చిన్నం సురేష్,బోగాల శ్రీనివాస్‌రెడ్డి, నోముల సీతారామయ్య,విశ్వనాథం శ్రీనివాస్,పారేపల్లి సత్యనారా యణ, వెచ్చ మాధవరావు,కాసర్ల రంగయ్య, మేస్త్రీలు లింగం ధనమూర్తి, నక్క వెంకటేశ్వర్లు, దారా వీరస్వామి, దాసరి వెంకటనారాయణ,కందిబండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

దామరచర్ల, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కంభంపాటి శంకర్,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రనాయక్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మండల మహాసభను మండల కేంద్రంలో నిర్వహించారు. మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల వేగుచుక్క అని, ఎస్ఎఫ్ఐ మహాసభలో పాల్గొన్న డివిజన్ నాయకులకు, మహాసభ ప్రతినిధులకు విప్లవ అభివందనాలు తెలియజేశారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెఉపి ప్రభుత్వం విద్యా కాషాయీకరణకు కంకణం కట్టుకుని జాతీయ నూతన




విద్యా విధానం ముసుగులో శాస్త్రీయ విద్యా విధానాన్ని పక్కనపెట్టి అశాస్త్రీయ విద్యా విధానంతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడం కొరకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి లోకానికి సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వం పేద విద్యార్థులు ఉన్నత చదువులకు పోవడానికి ఆటంకటం సృషిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుచేయకుండా కాలయాపన చేస్తుంద న్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర గురుకల పాఠశాలకు సొంత భవనం త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెను పెంచాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం 11 మందితో కూడిన ఎస్ఎఫ్ఐ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా శ్రీకాంత్, వీరన్న మహాసభ ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్,నాయకులు న్యూమాన్,అఖిల్, బన్నీ,కిరణ్ ,సంపత్‌కుమార్,మణి,మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓనాన్న కన్నీటి గాథ టెలిఫిలిం విడుదల

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఆది క్రియేషన్స్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్ రచించి దర్శకత్వం వహించిన చిన్న చిత్రం ఓనాన్న కన్నీటి గాథ టెలిఫిలిం విడుదల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం రాత్రి మామిడి హరికృష్ణ సహకారంతో విశ్రాంత




ఏఐఎస్ అధికారి కె.వి రమణ చేతుల మీదుగా ఆవిష్కరించి చిత్ర యూనిట్‌ను అభినందించారు. మండలంలోని అంజలీపురంకు చెందిన మాజీ గ్రామ సర్పంచ్ దొండపాటి ఆదిరెడ్డి నిర్మించి, ప్రధాన భూమికను పోషించిన ఈ చిన్న చిత్రాన్ని కె.వి రమణ పుట్టినరోజు సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు అతిథుల, వేదపండితుల సమక్షంలో విడుదల చేశారు. మానవత్వాన్ని మరచి తల్లిదండ్రులను విస్మరిస్తున్న ప్రస్తుత రోజులను గుర్తు చేస్తూ నిర్మించిన ఈ చిత్రంలో పూర్ణ,రమణారెడ్డి,ఆలీ పాల్గొన్నారు.

## నల్లగొండ బిజెపి జిల్లా అధ్యక్షునిగా వర్షిత్ రెడ్డి

# నియామకాన్ని పునసమీక్షించాలని నిరసన



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ బిజెపి జిల్లా అధ్యక్షునిగా నాగం వర్షిత్ రెడ్డి నియామకాన్ని పునసమక్షించాలని డిమాండ్ చేస్తూ జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఆదివారం పెద్ద ఎత్తున ఆ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతీయ పార్టీ సూచించిన నియమ నిబంధనలు రాష్ట్ర నాయకత్వం తుంగలో తొక్కారని దుయ్యబట్టారు జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్న వ్యక్తికి పార్టీలో రెండుసార్ల క్రియాశీలక సభ్యత్వం ఈ విధంగా వయస్సు 45 నుంచి 60 సంవత్సరాలు లోబడి ఉండే ఉండే నిబంధనలను పాటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు నాగం వర్షిత్ రెడ్డికి పార్టీలో బూతు స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఏదైనా పదవిలో పనిచేసిన అనుభవం లేదని అలాంటి వ్యక్తికి రెండుసార్లు అధ్యక్ష పదవి ఎలా ఇస్తారని అన్నారు జిల్లా అధ్యక్ష పదవి నియామకం నిబంధనలకు వ్యతిరేకంగా పార్టీ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు పార్టీ అభివృద్ధి కోసం 30 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు వర్షిత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాల వలన జిల్లాలో పార్టీ నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు తినేసాన కార్యక్రమంలో నాయకులు బండారు ప్రసాద్ పోతపాక సాంబయ్య కంకణాల నాగిరెడ్డి కౌన్సిలర్లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

సూర్య



### కోదాడ పశువుల సంతకు

# పూర్వ వైభవం రావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ

### సంతలో సమస్యలను రైతుల నుండి అడిగి తెలుసుకున్న చైర్మన్, వైస్ చైర్మన్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు,వ్యాపారస్తులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను వైస్ చైర్మన్ బషీర్,డైరెక్టర్లతో కలిసి పరిశించి రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డ్‌లో తాగునీరు తోపాటు పశువులకు, వ్యాపారస్తులకు,రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మార్కెట్‌లో సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం చిలుకూరులో గల గోడంకు దారి లేదని రైతులు తెలపగా వెళ్లి పరిశీలించమని అధికారులను ఆదేశించారు. రైతులు వాహనాలలో ఆవులను, గేదెలను తీసుకువెళ్తున్నప్పుడు పోలీసు వారు ఆపి ఇబ్బంది పెడుతున్నారని, కొంతమంది బజరంగ్దళ్ వాళ్ళమని చెప్పి ఇబ్బంది పెడుతున్నారని చైర్ పర్సన్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్, డైరెక్టర్లు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, వీరబాబు, సూర్యం, దైవమని, వేణు, కోటయ్య,అమర్ సింగ్, శ్రీను, సెక్రటరీ రాహుల్ మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు తదితరులు ఉన్నారు.

# యువత కొత్త ఆలోచనలు చేయాలి

### - డాక్టర్ చావా రాజ్ కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ : అద్భుతాలు సృష్టించాలని డాక్టర్ చావ రాజ్ కుమార్ అన్నారు. యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షీప్ నిన్న శనివారం రాత్రి యాదగిరిగుట్ట మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షీప్ ఎన్జీవో ఆర్గనైజేషన్ 5వ సమావేశం జరిగింది. దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత కాలంతోపాటు ఆలోచనలు మారాలి. అద్భుతాలు సృష్టించాలి ధైర్యంగా ముందుకు నడవాలి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి మీ ఆలోచన పంచుకునే ఇది ఒక వేదిక అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ డ్రగ్స్‌ను అరికడదాం ఆరోగ్యంగా జీవిద్దాం అని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యుత్ శాఖ సీనియర్ ఇన్స్‌పెక్టర్ బత్తిని కృష్ణ మాట్లాడుతూ యువతలో తపన స్వశక్తి బలంగా ఉంటే విజయం సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం సార్ జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, శ్రవణ్ కుమార్, గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.




# స్వర్ణ గిరి శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 నుండి 12:00వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలతో మనిమయ శోభిత వజ్రాభరనాలతో సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంలో శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.భక్తులు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నయనానందకరంగా తిలకించి తన్మయులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 6000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

### తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

# ఐఎన్‌టియుసి-327 యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఐఎన్‌టియు సి-327 యూనియన్ సర్వసభ సమావేశం, భువనగిరి జిల్లా కేంద్రం, స్థానిక దీప్తి కన్వెన్షన్‌లో, నిర్వహించడం జరిగింది. జిల్లా మరియు, డివిజన్ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్, ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు, ప్రభుత్వం యాజమాన్యం చొరవ వారికి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఏపిఎస్ఇబి రూల్స్‌తో పాటు గ్రేడ్ల వారీగా వెంటనే పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 2011 జూనియర్ లైన్మెన్ లా ఏరియర్స్ పై చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిస్కాంట్ కంపెనీ అధ్యక్షులు.. సురేష్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, తులసీదాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు శీను, ఎన్నికైన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా సుంకు సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కుసంగి శ్రీనివాసులు, కోశాధికారి.. ఇంజ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్, బింగి నాగేష్ ఎర్ర బాలరాజు, డివిజన్ కార్యవర్గం అధ్యక్షులుగా గ్యార నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి రాపోలు రామచంద్రారెడ్డి, కోశాధికారి సాగిని రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోల మహేష్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్, కలకొండ నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ మహేష్, రాములు, రవీందర్ రెడ్డి, హరి సింగ్, పాండు, మోత్కూరి ఐలయ్య, సెక్షన్ లీడర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




### భవాని యూత్ ఆధ్వర్యంలో

# అనాధ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సహృదయ అనాధ ఆశ్రమంలో భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ సిరాజ్ మాట్లాడుతు ప్రజలు కోసం నిరంతరం సేవ కార్యక్రమంలో ఉంటున్నా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో ఉండాలి అని వేడుకున్నారు అన్న అంటే నేను ఉన్నా అని ప్రజలు మధ్య నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి భూమిలేని

# పేదలకు 3 ఎకరాలకు ఇవ్వాలి

### - ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య డిమాండ్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి భూమిలేని పేదలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్, కృష్ణాపురం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడు భువనగిరి మండలంలో భూ పంపిణీ నిషేధం ఉండడంవల్ల గత 20 సంవత్సరాల నుంచి పేదలకు సెంటు భూమి కూడా ప్రభుత్వ భూమి ఇవ్వడం లేదని అన్నారు. అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని అవి మొత్తం కూడా అన్యాక్రాంతమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేస్తే తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడుతుందని, భూమి ఉంటే ఆత్మ గౌరవంతో జీవిస్తారని తెలియజేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అనేక గ్రామాల్లో సంవత్సరాలకు కొద్దిగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారని ఆ భూములకు పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వమంటే ప్రభుత్వం భూ పంపిణీ నిషేధం పేరుతో పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా పేదలు సేద్యం చేసుకుంటున్నా భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అర్హత ఉన్న పేదలకు, వ్యవసాయ కూలీలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణానికి కూడా 15 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు. వ్యవసాయ కూలీలకు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్మికులకు రోజు కూలీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 800 రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అంజయ్య డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, గ్రామ నాయకులు, వ్యవసాయ కూలీలు గొలుసుల యాదగిరి, గొలుసుల ఎల్లయ్య, చింతల సతీష్, గొలుసుల మల్లమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ, సుబ్బురు మౌనిక, బోనగిరి అండాలు, నల్లమాసు మంగమ్మ, వడ్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులు అందరూ ఒక్కచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.తమకు చదువు నేర్పి గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు,తదితరులు పాల్గొన్నారు.

***గరిడేపల్లి :*** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004



విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి హెచ్ఎం అమృతారెడ్డి, ప్రస్తుత ఎంఈవో చత్రునాయక్, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, ఆంజనేయశర్మ, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్,వీరారెడ్డిలు హజరైనారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తమను గుర్తించుకుని ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని, నేటికి ఈ విద్యార్థులు కలవడం 21 సంవత్సరాలు పూర్తయిన ఈరోజు ఆనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి అన్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి ఉపాధ్యాయులు విద్యాభ్యాసం చెప్పడం వలన వివిధరంగాల్లో రాణించామని, వాళ్లకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన వెంటనే వచ్చినందుకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు విందును ఆరగించి ఆనాటి మధు జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆటపాటలతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

***కోదాడ :*** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్



హైస్కూల్‌లో చదువుకున్న 2004-2005 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చాలా ఏండ్ల తర్వాత పాఠశాల పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఆనాటి తీపి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను విద్యార్థులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు మహమ్మద్ ఏక్బాల్, బొడ్డు వీరయ్య, చందా శ్రీనివాసరావు, సట్టు నాగేశ్వరరావు, వరప్రసాద రావు, కరుణలత, రామ్మూర్తి, ఉమా, రామారావు, రమేష్, స్నేహలత, బాబురావు, సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

***గుర్రంపోడ్ :*** గుర్రంపోడ్‌లోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరం విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి తమ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నేడు ఉన్నత చదువులు చేసుకుని వ్యాపార వాణిజ్య సాఫ్ట్వేర్ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. ఉపాధ్యాయులు తమతో వ్యవహరించిన సందర్భాలను సంఘటనలను జ్ఞాపకం తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ హైస్కూల్ కరెస్పాండెంట్



వద్ది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పన్నాల గోపాల్, మల్లికార్జున్, వలిశెట్టి సత్యం, రావుల వెంకటనారాయణ, జ్యోతి, ఉమాదేవి, నేహా, స్వప్న, ఆనంద్, రాజారెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ జహంగీర్ పూర్వ విద్యార్థులు నారాయణ, రవి, శ్రీధర్, బలరాం, కోటిలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, పుష్ప, కళమ్మ, సంగీత, రాధా షమీం తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



2004-2005 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటపాటలతో ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, కృష్ణారెడ్డి, రఘుపాల్ రెడ్డి, లింగారెడ్డి, కలీం, వెంకటేశ్వర గుప్త, రావుల వెంకటనారాయణ గౌడ్, వద్దిరెడ్డి నరసింహారెడ్డి పూర్వ విద్యార్థులు తేలుకుంట్ల చాణక్య, కూనూరు సైదిరెడ్డి, మేకల కోటిరెడ్డి, షేక్ ఇస్మాయిల్,కట్ట రమేష్,సతీష్, ముద్దం శంకర్, విజయ, ఇందిర, పద్మ,దేవి తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండలం కురుమేడు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో



విద్యను అభ్యసించిన 2000-2001బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు లక్ష్మణ్ రావు, బ్రహ్మాచారి, దశరథ, సత్య నారాయణ, జీవిత, శోభారాణి, రాగ్యానాయక్, ప్రస్తుత ప్రధానోపాధ్యాలు అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా విద్యార్థులు పగడాల వెంకటేష్, సిహెచ్.వెంకటేష్, ఎం.గిరి, అయోధ్య, శ్రీనివాస్ చారి, కే. యాదయ్య, అండేకార్ శ్రీను, శ్రీశైలం, పగిళ్ల వెంకటేష్, జంగయ్య, కేతావత్ కిషన్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ధమనకాండను ఖండించాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్: నక్సల్స్ పేరుతో ఆదివాసీలను,రాక్షసంగా హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వం దమనకాండను ప్రజలంతా ఖండించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు స్థానికంగా ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవి సంపదను అంబానీ,ఆదానీ వంటి పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే దురుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అడవులలో ఉన్న నక్సలైట్లను అతి కిరాతకంగా హతమార్చడం క్షమించరాని విషయమని ఆయన అన్నారు. భారతదేశానికి గొప్ప రాజ్యాంగం ఉన్నదని, ఎవరైనా దేశ వ్యతిరేక చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే భారత రాజ్యాంగం ప్రకారం కోర్టుల ద్వారా వారిని శిక్షించాలి తప్ప నర మేధం సృష్టించడం తగదని ఆయన అన్నారు. మన దేశ రక్షణ కొరకు సరిహద్దులలో ఉండే సైనికులను, విదేశీయులతో యుద్ధం చేసే సైనికులను అడవులలో దించి మనదేశ పౌరులైన ఆదివాసీలను, నక్సల్స్‌ను హతమార్చడం ఎంతకు సమంజసమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా నరమేధాన్ని ఆపి, నక్సల్స్‌తో చర్చలు జరిపి, అడవులలో ప్రశాంత వాతావరణం నెలకొల్పి ఆదివాసీల జీవనానికి భద్రత కల్పించాలని ఆయన కోరారు.

# ధనియాకుల గురవయ్య వర్ధంతిని జయప్రదం చేయాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ఉమ్మడి సూర్యాపేట డివిజన్ సిపిఎం కార్యదర్శి దివంగత కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 25వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీన మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి తుంగతుర్తి సూర్యాపేట సిపిఎం డివిజన్ కార్యదర్శిగా ఉండి సిపిఎం పార్టీ నుంచి చాలా మంది ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విద్యాకమిటి చైర్మన్‌లు గెలుపొందడానికి కృషి చేశాడని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాలకులతో పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. ఇది చూసిన ప్రత్యర్థి వర్గీయులు గురవయ్య ఉంటే మనుగడ సాధించలేమని ఆయనపై కక్ష కట్టి సూర్యాపేట పట్టణంలో 1999 ఫిబ్రవరి 11వ తేదీన దారికాచి అతి కిరాతకంగా నరికి చంపినట్లు వివరించారు. కామ్రేడ్ గురవయ్యను హత్యచేస్తే సిపిఎం లేకుండా పోతుందని శత్రువులు భ్రమపడ్డారని యద్దేవా చేశారు. పేద ప్రజల గుండెల్లో కామ్రేడ్ గురవయ్య చిరస్మరణీయంగా ఉన్నాడన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు రణపంగి కృష్ణ, మడ్డి అంజిబాబు, వీరబోయిన రవి, అయితబోయిన సత్యనారాయణ, నెమ్మాది అడివయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ కలిసిన ఐఎన్టియుసి నాయకులు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : ఐఎన్టియుసి మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులంతా చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుని కలిశారు. రోడ్డు విస్తరణలో భాగంగా చిరు వ్యాపారులంతా వారి ఉనికిని కోల్పోతున్నామని చౌటుప్పల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తి అయ్యేవరకు వారికి ఎక్కడైనా తగిన స్థలాలను వ్యాపా రం చేసుకునే విధంగా చూపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ వారికి ఎలాగైనా వారి సహాయ సహకారాలు అందిస్తానని స్థలాలు కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామ చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్,మండల ప్రధాన కార్యదర్శి చాంద్బాషా, చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, ప్రధాన కార్యదర్శి వలిగొండ బిక్షం,సహాయ కార్యదర్శి బందారపు శివ, పారిజాత, రాములమ్మ, అబ్బదాసు, శంకరమ్మ, దుర్గమ్మ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల మండల కేంద్రానికి చెందిన సీత విఠలయ్య ఇటీవల మరణించగా ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ నెమిల కేదారి గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు నెమిల నరేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడేపు ఉపేందర్, గణేష్, నెమిలె రమేష్, ఐరెని నవీన్, పొట్టబత్తిని వెంకటేష్, భద్రయ్య, అకిరెడ్డి ఆంజనేయులు,సట్టు నాని,గౌటె భాస్కర్, చెరుకు కర్ణకర్, పిండికూర మహేష్, చింటూ,దిడ్డి అవినాష్ ఎర్ర చిన్న, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
సోమవారం
10 ఫిబ్రవరి 2025

# యూజీసీని కీలుబొమ్మలా ఆడిస్తున్న కేంద్రం

**• ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన • వర్సిటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు**
**• ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం • ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరిచేందుకు కీలు బొమ్మలా ఆడిస్తూ వర్సిటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు చేస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదమని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన 'యూజిసి 2025 నిబంధనలు – విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి పై దాడి' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో అభివృద్ధి నినాదం పేరుతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కనబెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ వైస్ ఛాన్సలర్ (వీసీ)ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ వేస్తూ వస్తోందని, ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదించిన సభ్యుడు, యూనివర్సిటీ కౌన్సిల్ ప్రతినిధి ఉంటున్నారని, ఈ సెర్చ్ కమిటీ సీనియారిటీ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ముగ్గురు పేర్లను సూచిస్తుంది. ఆ ముగ్గురు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్కు పంపుతుందని, ఆ ముగ్గురిలో ఒకరిని గవర్నర్ వీసీగా ఎంపిక చేస్తారు. కానీ ఇప్పుడు యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, నెట్ అవసరం లేకుండా మాస్టర్స్ డిగ్రీ ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీనెట్లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు వీసీల నియామకంపై గవర్నర్లతో విభేదిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా, హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఆఫీస్ బేరర్స్ ఎన్ ఎ స్టాలిన్, సంఘమిత్ర జెనా, కే. శివారెడ్డి, కబీర్, హమిమ్ హంజా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయ సారథి రెడ్డి, ఓయూ రిటైర్డ్ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటికాల రామకృష్ణ, బానోత్ రాఘురాం, గ్యార క్రాంతి, బరిగల వెంకటేష్, రాజు, రహమాన్, నాగజ్యోతి, రాష్ట్ర నాయకులు చైతన్య, వంశీ వర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, అన్వర్, పవన్, హరిష్, సంతోష్, శరత్, జనార్దన్, అరుణ్, వివిధ రాష్ట్రాల, జిల్లాల నుంచి వచ్చిన ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను రీ సర్వే చేయించాలి

**• బీసీ జనాభాను సంపూర్ణంగా లెక్కించలేదు • బీసీలను అణిచివేసే కుట్రలు**
**• బహిరంగ లేఖ విడుదల • సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు**




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణను రీ సర్వే చేయించాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ ఆదివారం నాడు ఉదయం ఎల్. బి. నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే రిపోర్ట్ లో లోపాలున్నా యన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాతో పాటు బీసీల జనాభాను తగ్గించి చూపారని రాజు ఆరోపించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వేను మళ్ళీ రీసర్వే చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ కుల సర్వే రిపోర్ట్ లో అనేక లోపాలు, తప్పిదాలు ఉన్నాయని పార్టీ రాష్ట్ర ఇంచార్జి కె వి గౌడ్ ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. నాలుగు పేజీల బహిరంగ లేఖ ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసినారు. ఇకనైనా సమాజం మేల్కోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, కుల సర్వే రిపోర్టును బూత్ లెవెల్, వార్డులు, గ్రామాలు, టౌన్స్, పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంటు నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అందరికీ అందుబాటులో, ఉంచాలని కోరారు. ఈ నిరసనకు బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మద్దతు గా హాజరయ్యారు. సోషల్ జస్టిస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కొండల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్న శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి యువజన విభాగం అధ్యక్షులు అనిల్ రజక, సంచారజాతుల సంగం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గోర శ్యామ్ సుందర్ గౌడ్, బీసీ నేతలు, మేడిగ శ్రీధర్, బోయపల్లి శ్రీరాములు గౌడ్, పుష్పగిరి, మారోజు రామాచారి, విశ్వనాథుల పుష్పగిరి, సల్వాచారి, నక్క మహేష్ యాదవ్, కాశంశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 4వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని సాధించిన సీనియర్ సిటిజన్స్ మాస్టర్స్ గ్రూప్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం 4వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వాహకులు పి.వి. శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ,ఆంధ్ర, కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలనుంచి సుమారు 3వేల మంది స్టూడెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ మాస్టర్స్ గ్రూప్ మాస్టర్స్ మెంబర్స్ అయిన సీనియర్ సిఫూ.డా. జి.అజీత్‌కూడ పాల్గొని మెడల్‌ను సాధించారు. అదేవిధంగా ఎస్. దుర్గా రావు,గోవిందరాజు, ఉషా,భాషాలుకూడ పాల్గొని మెడల్స్‌ను సాధించారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

**–బీఆర్ఎస్ నేత భాగ్యానంద్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి సహకారంతో కాలనీలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత భాగ్యానంద్ రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ నాయకులతో కలిసి ఆయన నెహ్రూనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ కాలనీలో ఒకటి, రెండు రోజులలోనే డ్రైనేజీ వర్క్స్ ప్రారంభమవు తాయని స్థానికులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, గద్వాల వంశీ ముదిరాజ్,ఉస్మాన్,జోగు శ్రీనివాస్, గౌలీకర్ శైలేంధర్, బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, నాగరాజు రాందాసు, నవాబ్, కాశీనాథ్ యాదవ్, మారుతీ ప్రసాద్, జానీ, స్వామి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శించిన 'నందికంటి'



మల్కాజిగిరి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ యాదవ్ సోదరుడు నరసింహ యాదవ్ మృతి చెందారు. సమాచారం తెలుసుకొన్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత, నందికంటి శ్రీధర్ ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతో పాటు సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశెట్టి రాములు, ఎండీ అలీ తదితరులు ఉన్నారు.

–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

సూర్య



### ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో

# బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని చాకలి శేరిపల్లి గ్రామంలో బుడిది. సాయిలమ్మ అకాల మరణం పట్ల ఆమె కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య గౌడ్, కేశవని వెంకటయ్య గౌడ్, కేశగోని వెంకటేష్ గౌడ్, కేశగోని సుధాకర్ గౌడ్, కేశగోని పెద్ద యాదయ్య, కేశగోని చిన్న యాదయ్య, బొలగొని బుచ్చయ్య గౌడ్, బూడిది వెంకటయ్య, బూడిద నరసింహ, బూడిద యాదయ్య, బొలగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా మందకృష్ణను కలిసిన గణేష్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా ఆదివారం మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుషిపాక గణేష్ కుటుంబ సమేతంగా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంతో పాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సామాజిక ఉద్యమాలు చేస్తూ, గుండె జబ్బుల పిల్లల కోసం ఆరోగ్యశ్రీ ఉద్యమం, వృద్ధులు, వికలాంగుల పెన్షన్ల కోసం ఉద్యమం చేసి 200 రూపాయల నుంచి 2000 వరకు పెన్షన్ సాధించిన యోధుడు, ప్రతి జిల్లాకు ఫాస్ట్ ట్రాక్ కోర్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కోసం పోరాటం, ఎస్సీ, ఎస్టి ప్రమోషన్‌లో రిజర్వేషన్ల కోసం, బియ్యం కోట పెంచడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎవ్వరికి అన్యాయం జరిగినా మొదటగా ప్రశ్నించే వ్యక్తి మందకృష్ణ మాదిగ అని, ఆయన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చాలా సంతోష దాయకమన్నారు. యావత్ దళిత సమాజానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# మేకల భాస్కర్ రాయుడికి ఘన నివాళి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కెఆర్ భవనంలో సిపిఐ సీనియర్ నాయకులు మేకల భాస్కర్ రాయుడికి ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు గొలుసుల యాదగిరి, టైలర్ సంఘం పట్టణ అధ్యక్షులు తాడూరు లక్ష్మీనర్సయ్య, ఏఐటియుసి ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు బోయిన ఉప్పలయ్య, నాయకులు నిలిగొండ అశోక్, బోయిని వెంకన్న,హరీష్, మల్లెబోయిన అంజయ్య,నర్సింహా, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### రావుల స్వామి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ మున్సిపల్ సీనియర్ నాయకులు రావుల స్వామి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని చింతలగూడెం గ్రామం నందు గల కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ స్థానిక సంస్థల ఇన్చార్జ్ రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రతి ఇంటి గడప దాటాలని కోరారు. ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో అధిక స్థానాలు గెలుపొందే చేసే పటిమతో పని చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చిరగొని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి, మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్,వార్డు సభ్యులు బొమ్మ కంటి దీపిక కిషోర్ కుమార్, వార్డు సభ్యులు ఎర్రం శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జువ్వి నిర్మల, బొమ్మకంటి జానయ్య, కిరణ్ కుమార్, జంగయ్య, శంకర్, యాదయ్య, కరుణాకర్, సుందరయ్య, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలో మునుగోడు



శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం స్థాయి యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుర్ర శివకుమార్ గౌడ్, పబ్బు శేకర్ గౌడ్, బండి రాజు ముదిరాజ్, జిల్లా కార్యదర్శి గౌస్ ఖాన్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్, చౌట లింగం గౌడ్, నెల్లి గణేష్, గట్టు సాయి, మండల ప్రధాన కార్యదర్శులు వర్కల రాము, మోట మహేందర్, ఆవుల రాజు, ఏలే మురళీకృష్ణ, పబ్బతి వెంకటేశం గౌడ్, సామకుర మధు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని పోచంపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో సోమవారం ఉదయం 7:00 గం.ల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబదుతుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కనగల్ నుండి వచ్చే 33కేవీ లైన్ కి సంబంధించి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్టు ఆయన అన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

### కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు

# విరాళం అందజేసిన పూర్వ విద్యార్థులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్య బుద్దులు నేర్పించిన ప్రభుత్వ పాఠశాలకు పాఠశాల అభివృద్ధి కొరకు 1987–88 బ్యాచ్ 10 వ తరగతి పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్ష రూపాయలను విరాళం అందజేశారు. ఆదివారం మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987- 88 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 37 సంవత్సరాల తర్వాత కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించుకున్నారు. 37 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తిరిగి కొంపెల్లి పాఠశాలను సందర్శించి ఎంతో ఆనందంగా గడిపారు. తాము చదివిన పాఠశాలను, పాఠశాల గదులను సందర్శించి సరదాగా గడిపారు. ఆ రోజుల్లో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ ఆనాటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఆటలు పాటలు పాడుతూ అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలతో తమకున్న అనుబంధం, చదువుకున్న రోజులలో పాఠశాలలో జరిగిన సంఘటనలు అనుభూతులను వివరిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు ఎదిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడితే మొట్టమొదటిగా తామే సంతోషపడతామని, ఈ విధంగా కొంపల్లి పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఆనందంగా ఉందనీ ఉపాధ్యాయులు అన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య గత ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుకన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.1 లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో టాప్ ర్యాంకర్ వచ్చిన వారికి 20 వేల ఆర్థిక సాయం చేస్తానని పూర్వ విద్యార్థీ ప్రకటించారు. పాఠశాల ఆవరణంలో ఒకే దగ్గర కూర్చొని భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ నిర్మాణం చేస్తానని మరొక పూర్వ విద్యార్థీ ప్రకటించారు. పాఠశాల ఆవరణలో బెల్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థీ వెదిరే విజయేందర్ రెడ్డి దంపతులు ఆటోమెటిక్ బేల్‌ను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుకునూరు రంగారెడ్డి, ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, శంకరయ్య, బ్రహ్మయ్య, అటెండర్ రాములు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ, పిఈటి సుధాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు వేదిరే విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 30వ తేదీ వరకు

# లైఫ్ స్టార్ హాస్పిటల్ నందు సర్జికల్ క్యాంపు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్‌లైఫ్ స్టార్ హాస్పిటల్ నందు సర్జికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. జనవరి 25వ తేదీ నుండి ఏప్రిల్ 30 తేదీ వరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గతంలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి హైదరాబాద్లో చికిత్స చేయించుకునే వారని, అదే చికిత్స మన మాల్ లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నార్మల్ డెలివరీ, సిజేరియన్ ఆపరేషన్లు, హైడ్రోసిల్, హెర్నియా, అపెండసైటిస్ తదితర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మాల్ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.